జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 10 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 286 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## ప్రధాని మోదీ సభకు కట్టుదిట్టమైన

# భద్రతా ఏర్పాట్లు

### సభకు దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం

### పరేడ్ గ్రౌండ్స్ సభకు 2 వేల మంది పోలీసులు -- భారీ ట్రాఫిక్ ఆంక్షలు

**బోయిన్ పల్లి,మే 9.(ప్రజా జ్యోతి):**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఈనెల 10వ తేదీ సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు పోలీసులు విస్తృత స్థాయిలో భద్రతా, శాంతిభద్రతలు, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టారు. సభకు దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉండటంతో సుమారు 2 వేల మంది లా అండ్ ఆర్డర్ సిబ్బంది, 620 మంది ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమ పర్యవేక్షణను 3 మంది డీసీపీలు, 5 మంది అదనపు డీసీపీలు, 21 మంది ఏసీపీలు, 61 మంది పీడీఎస్పీలు, 57 మంది ఇన్‌స్పెక్టర్లు, 226 మంది ఎస్సైలు నిర్వహిస్తున్నారు. వీరికి అదనంగా ఆక్టోపస్ బృందాలు, ఎస్‌వోటీ టీమ్స్, ఇంటెలిజెన్స్ సిబ్బంది, షీ టీమ్స్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్లు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్లు, కమాండ్ కంట్రోల్ బృందాలు భద్రతా పర్యవేక్షణలో పాల్గొంటున్నాయి.సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. సభకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా భద్రతా తనిఖీల అనంతరమే అనుమతించబడతారని పోలీసులు తెలిపారు. - మిగతా 2లో




## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

### మోదీ సభతో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారుతాయని వ్యాఖ్య

**బోయిన్ పల్లి,మే9.(ప్రజా జ్యోతి):**
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం గాయత్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా మోదీ సభకు తరలిరానున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం నుంచే వెయ్యి బస్సుల - మిగతా 2లో



## బీజేపీ ఫ్లెక్సీల ధ్వంసంపై ఆగ్రహం

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**మొయినాబాద్, మే 09 (ప్రజా జ్యోతి)**
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీకి చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ధ్వంసం చేసిన ఘటనపై పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. గండిపేట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డి ను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అందజేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు తమ భావాలను వ్యక్తపరచే హక్కు ఉందని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో బీజేపీ కార్యకర్తల మనోధైర్యాన్ని తగ్గించలేరని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలను కొనసాగిస్తారని తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చినట్లు సమాచారం.



## బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ గళం

### జనగణనతో పాటు బీసీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ వి,హెచ్,హనుమంతరావు

### సంఘీభావం తెలియజేసిన రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్,




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్ మే 9, ప్రజా జ్యోతి :**
బీసీ రాష్ట్ర సలహాదారుడు మాజీ పీసీసీ అధ్యక్షులు వి . హనుమంత రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు శనివారం సంఘీభావం తెలిపిన రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ బీసీల సామాజిక న్యాయం కోసం పోరాటం హక్కుల సాధన కోసం నిరంతర ఉద్యమం ప్రజల గళాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించే ధైర్యవంతమైననాయకత్వం "జనగణన మాత్రమే కాదు బీసీలకు న్యాయం చేసే వర్గీకరణ కూడా జరగాలి" అంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా పై మండిపడ్డారు.ప్రజల సమస్యలపై రాజీ లేని పోరాటమే కాంగ్రెస్ సిద్ధాంతమని స్పష్టం చేశారు. రామంతాపూర్ నుంచి ప్రజా స్వరం మరింత బలంగా వినిపిస్తోంది! తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి షేక్ సమీర్ భాయి జాంగిర్ భాయ్ గంగపుత్ర భాస్కర్ చిన్న చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :**
హైదరాబాద్ సచివాలయంలో శనివారం తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బండి రమేష్ ని కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ భేటీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించి బండి రమేష్ ను ఘనంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా సమాజానికి తగిన సేవలు అందించాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కమ్మ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో పేద కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే విధంగా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. అవసరమైన ప్రతి సహకారాన్ని ప్రభుత్వం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, కమ్మ సమాజ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, కాంగ్రెస్ నాయకులు, అనుచరులు బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## మున్సిపల్ కమిషనర్ సృజన నీ కలిసిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,మే 09 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ సృజన ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్,నల్లగండ్ల డివిజన్,మాదాపూర్ డివిజన్,హఫీజ్ పెట్ డివిజన్,చందానగర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ,బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ తెలిపారు..

## మల్లికార్జున్ నగర్‌లో నూతన సీనియర్ సిటిజన్ భవనం ప్రారంభం

ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి,మే9.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్--3లో ఉన్న సీనియర్ సిటిజన్ భవనం పాతదై శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల నూతన భవనాన్ని నిర్మించారు. ఈ నూతన భవన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా నూతన భవనం నిర్మించడం అభినందనీయమని తెలిపారు. వృద్ధులు సౌకర్యవంతంగా సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు నారాయణ, కేకేఎన్ ప్రసాద్, ఎల్ ప్రసాద్, పి రాంబాబు, డీఎస్ఎస్వీ ప్రసాద్, కుదుబుద్దీన్, వసంత్ కుమార్, మూర్తి, యుద్దు విహార్ పాలే, పని రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీ మన అస్తిత్వ ఆస్తి: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** భారతీయ సాంప్రదాయ కుస్తీ పోటీలు తెలంగాణ రాష్ట్రంలోని ల్ బి స్టేడియం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. కుస్తీ పైల్మన్ అనే బిరుదును హైదరాబాద్ లో అరుదైన గౌరవంగా పరిగణిస్తారు. ఈ క్రీడాకే వన్నెతెచ్చిన హైదరాబాద్ లో ఈ పోటీలు జరగడం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుంది. (ఆర్గనైజర్స్ పేరులు) వారి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగాలి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కుస్తీ పోటీలు నిర్వహించడం పై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యతు తరాలకు మన ప్రతిభను, స్ఫూర్తిని,పౌరుషాన్ని ప్రదర్శించే విధంగా నిర్వహించిన ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అనేకమంది నూతన యోధులను తయారు చేస్తున్న సంస్థలను, గురువులను సభాపతితో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రతినిధులు, ప్రముఖులు, కుస్తీ యోధులు పాల్గొన్నారు.

## ఉచిత యోగా శిక్షణ శిబిరం ఓల్డ్ గాయత్రి నగర్ లో వంటేరు నరసింహారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** జి హెచ్ఎంసి జిల్లాలగూడ 59వ డివిజన్ ఓల్డ్ గాయత్రి నగర్ పార్కులో భారతీయ యోగ సమస్తన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా-2 ఉచిత యోగ శిక్షణ కేంద్రాన్ని బిజెపి నేత వంటేరు నర్సింహ్మ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు ఆంజనేయులు, యోగ జిల్లా అధ్యక్షుడు ఆర్. యాదగిరి, జిల్లా కార్యదర్శి వాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వంటేరు నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ పచ్చని వాతావరణంలో యోగా నిర్వహించడం ఆనందంగా ఉందని, స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యోగ శిక్షకులు యోగా వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఒక గంట యోగా చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ మే 09 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన గునిగారి రాములు కూతురి వివాహ మహోత్సవం శనివారం పరిగి ఎబిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు పరిగి,దోమ మండల మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలంటే కులాల వారీగా గణన అవసరం: వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలంటే కులాల వారీగా గణన అత్యవసరమని,దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సరైన వారికి చేరే అవకాశం ఉంటుందని అన్నారు.టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. జనగణనలో కులాల వారీగా గణన నిర్వహించి, ముఖ్యంగా బీసీలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సీనియర్ నాయకులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో నేడు అంబర్పేట్ లో చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతుగా దీక్ష కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ దీక్ష ద్వారా దేశవ్యాప్తంగా బీసీ వర్గాల సామాజిక,ఆర్థిక స్థితిగతులను ఖచ్చితంగా అంచనా వేయడానికి కులగణన అవసరమని ఆయన స్పష్టం చేశారు,బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని వారు సంకల్పించారు. అదేవిధంగా,ప్రభుత్వం



వెంటనే స్పందించి కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ,బీసీలకు విద్య, ఉద్యోగాల్లో తగిన అవకాశాలు కల్పించాలని వారి సామాజిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ నిరాహార దీక్ష బీసీల హక్కుల సాధనలో ఒక కీలక దశగా భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్



అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,లేబర్ సెల్ నాయకులు, మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, సోదరీమణులు,యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని తమ ఐక్యతను ప్రదర్శించారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాలనీల లో సమస్యలు

**- తక్షణమే పరిష్కారశీ,ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్**







**ఉప్పల్,మే 9,అఖండ దీపం :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో మధురానగర్ తూర్పు శ్రీనివాసపురం రామశంకర్ నగర్ పరిధిలోని ప్రధాన సీసీ రోడ్లు, ఓపెన్ నాలా, డ్రైనేజీ తాగునీటి పైపులైన్ సమస్యలతో కాలనీ వాసులు గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 4-5 నెలలుగా నాలా పనులు పెండింగ్‌లో ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, చిరు వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారు. తాగునీటి పైపులైన్ నాలా లోపల నుండి కాకుండా, విడిగా (సెపరేట్) ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యలను కాలనీ వాసులు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. శనివారం కాలనీలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.ప్రియతమ నాయకులు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముళ్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అరుణ్ పటేల్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న నాలా పనులను పైపులైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు జిహెచ్ఎంసి ఏఈ శ్వేత హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ తిరుపతి రంజిత్ రెడ్డి, జలేందర్ రెడ్డి, శ్రీనివాస్, విఠల్, శేఖర్ రెడ్డి, భూపయ్య, చోటా రాజేష్, చిరు కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభకు భారీగా తరలిరండి

**- బీజేపీ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు**



**మొయినాబాద్, మే 09 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నేడు సాయంత్రం నిర్వహించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మోదీ సభ విజయవంతం చేయాలని కోరారు. దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని మోదీ నాయకత్వం దేశానికి దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయాన్ని సాధించి అధికార పగ్గాలు చేపట్టడం పార్టీ బలాన్ని చాటిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా భవిష్యత్తులో బీజేపీకి ప్రజాదరణ మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీజేపీ పాలన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పరేడ్ గ్రౌండ్ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. పార్టీ నాయకులు, యువత, మహిళలు సమిష్టిగా పాల్గొని మోదీకి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## బషీరాబాద్ నూతన ఎస్ఐ గా కే. విఠల్



బషీరాబాద్ ఎస్.హెచ్.ఓగా బాధ్యతలు స్వీకరించారు.

**బషీరాబాద్ మే 09 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గాకే. విఠల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ శ్రీశైలం యాదవ్ వికారాబాద్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో కే.విఠల్ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ కే విఠల్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసులతో సహకరించి చట్టాన్ని గౌరవించాలని ఆయన కోరారు.

# హస్మత్ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కతో ప్రజలకు ఇబ్బందులు





**బోయిన్ పల్లి,మే 9.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని హస్మత్‌పేట్ చెరువులో భారీగా గుర్రపు డెక్క, మురుగు మరియు చెత్త పేరుకుపోవడంతో స్థానిక కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెరువులో పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా దుర్వాసన వ్యాపిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అదేవిధంగా చెరువు పరిసరాల్లో దోమలు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఆరోగ్య సమస్యల భయంతో ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో దోమల ఉధృతి అధికంగా ఉండటంతో ఇండ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, ఇతర వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్తను తొలగించి ఫాగింగ్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ మహిళల కళ్లలో వెలుగులు: ఎమ్మెల్యే మల్ రెడ్డి..

**- అంకెలగారడి కాదు... అతివల ఆర్థికస్వేచ్ఛకు సర్కార్ హామీ...**

**- ఆనాటి ఇందిరమ్మ ఆలోచన నేడు తెలంగాణలో సరికొత్త చరిత్ర....**



**ఇబ్రహీంపట్నం 09 మే ప్రజాజ్యోతి:** నాలుగు దశాబ్దాల క్రితం మహిళా సాధికారత కోసం ఇందిరాగాంధీ వేసిన బీజం... నేడు తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే మహావృక్షంగా మారుతోందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితి రూ.10లక్షలకు పెంచటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్ మండలాల ఐకేపీ, ఏపీఎంలు, సీసీలు, మహిళాసంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో 5లక్షల రుణపరిమితితో కేవలం చిన్నపాటి పొదుపుకే పరిమితమయ్యేందని.... దానిని రెట్టింపు చేయటం మహిళలను ఆర్థికంగా తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు తోడ్పడుతుందని వారు వివరించారు. గ్రామీణ మహిళల కళ్లలో వెలుగు చూసేందుకు ఆనాడు ఇందిరాగాంధీ మదిలో పుట్టిన డ్వాక్రా వ్యవస్థ తర్వాత పీవీ బలోపేతం చేయగా... రేవంత్ రెడ్డి హయాంలో నేడు తెలంగాణ గడ్డపై సరికొత్త చరిత్రను లిఖిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం అంకెల గారడీ కాదని.... అతివల ఆత్మగౌరవం, ఆర్థిక స్వేచ్ఛకు అసలైన హామీగా అభివర్ణించారు. ఈ అవకాశాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకుని... రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాలుగు మండలాల మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలు అధిరోహించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలి





: ముద్దం నరసింహ యాదవ్

**బోయిన్ పల్లి,మే9.(ప్రజా జ్యోతి):** విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మెరుగైన ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు.పేద విద్యార్థులకు ధనవంతులు, దాతలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గత 15 సంవత్సరాలుగా పాఠశాలకు అన్ని విధాలుగా సహకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీరామపురం ఆలయ డైరెక్టర్ నర్సిములు ఆధ్వర్యంలో త్రాగునీరు, మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం





- ముఖ్య అతిథిగా దౌలాపూర్ సర్పంచ్ పట్లోళ్ల విజయనిర్మల పాల్గొన్నారు

**యాలాల (మే 09) ప్రజా జ్యోతి :** మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల కోసం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు,మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.శ్రీరామపురం (రసూల్‌పూర్) హనుమాన్ దేవాలయం డైరెక్టర్ మొగుడంపల్లి నర్సిములు పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి దౌలాపూర్ సర్పంచ్ పట్లోళ్ల విజయనిర్మల ముఖ్య అతిథిగా హాజరై ఉపాధి కూలీ మహిళలకు మజ్జిగ,త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయనిర్మల శ్రీనివాస్ మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.
ఎండలో పనిచేస్తున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, త్రాగునీరు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డి చిన్న లక్ష్మి,డప్పు శైలజ,ఇంచార్జ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాపయ్య,రెడ్డి అంజిలయ్య,డప్పు లాలప్ప,కృష్ణ గౌడ్,ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

-పేదవాడికి అండగా నిలిచే నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్

-హన్మాపూర్ గ్రామ ప్రజలు



**పెద్దేముల్ మే 9 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన పాపయ్య అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా శనివారం నాడు మృతి చెందాడు. ఇట్టి విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ మృతుడి అంత్యక్రియల కోసం తన వంతు సహాయం చేశారని స్థానిక గ్రామ ప్రజలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే విదంగా ఎంతోమందికి సేవ చేసిన డాక్టర్ సంపత్ కుమార్ ను ఎన్నటికీ మర్చిపోలేము అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హన్మాపూర్ సర్పంచ్ లొంకా రాములు, రాములు, పంజాగుల రవి, బక్కని విజయ్, పసుల వెంకట్, దస్తప్ప, మృతుడి బంధువులు స్థానికులు ఉన్నారు.

## మే 13 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్



**వికారాబాద్ ప్రతినిధి, మే 09(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13 నుంచి 20 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఒరియంటేషన్ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాధికారులు, కస్టోడియన్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులతో మాట్లాడారు. పరీక్షలు రోజుకు రెండు విడతలుగా జరుగుతాయని, మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో ఇంటర్నెట్, ప్రింటర్, సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల వద్ద పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.సి సభ్యులు బుచ్చిరెడ్డి, సత్తయ్యతో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపన్యాసకులు, జిల్లా నోడల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో శాంతిభద్రతలపై ఆందోళన

- ప్రభుత్వంపై డా. మెతుకు ఆనంద్ విమర్శలు



**వికారాబాద్ ప్రతినిధి, మే 09( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రం భద్రతా పరంగా ముందంజలో ఉండగా, ప్రస్తుతం నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆరోపించారు. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా హత్యలు, దోపిడీలు, మహిళలపై దాడులు పెరిగినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నలు లేవనెత్తిన వారిపై కేసులు నమోదు చేయడం ఆందోళనకరమని, పోలీసులు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారని అన్నారు. ఎన్సీఆర్బీ 2024 నివేదిక ప్రకారం రాష్ట్రంలో తీవ్రమైన నేరాలు పెరిగినట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల్లో తెలంగాణ దేశంలో ముందంజలో ఉండటం ప్రమాదకర సంకేతమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేయకుండా, శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఎమ్మెల్యే పై కేసు నమోదుతో తీవ్రంగా ఖండించిన కార్యకర్తలు

-సోషల్ మీడియా వేదికగా విమర్శనాస్త్రాలు

-మా నాయకుడు కుళ్ళు కుతంత్రాలకు తావివ్వడు

-బిఆర్ఎస్ తీరుపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు



**తాండూరు మే 9 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై కేసు నమోదు చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు. అన్యాయానికి చోటు ఇవ్వని మా నాయకుడి పై బలవంతంగా పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి కేసు నమోదు చేయించారని సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ నాయకుల తీరును తప్పు పట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఏ ఒక్కరోజు కూడా ప్రతిపక్షాలు విపక్షాలు అనే తేడా చూపించని మా నాయకుడిపై ఇంతటి దౌర్జన్యానికి పాల్పడతారా అంటూ ప్రశ్నిస్తున్నారు. మా నాయకుడు ఎలాంటి తప్పిదాలు చేయలేదని గత మున్సిపల్ ఎన్నికల ఫలితాల సమయంలో అధికారులు ఫలితాలను వెల్లడించిన తదుపరి గెలుపొందిన కౌన్సిలర్లను కలవడంతోపాటు విలేకరుల లాబీ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం వద్ద నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు చెప్పే కార్యక్రమాన్ని మాత్రమే చేపట్టారన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఘోర అపజయం రావడంతోనే ఇలా ఎగబడ్డారని చెప్పారు. పోలీసులపై దౌర్జన్యం చేయడంతో పాటు మా నాయకుడిపై బురదజల్లే రాజకీయాలకు పూనుకున్నారన్నారని పలువురు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు విమర్శలు చేశారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు అభినందనీయం మని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభిమానులు అభినందనలు తిలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 183వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అని అన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు.అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మే 9.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం అన్న నగర్‌లో నిర్వహించిన హనుమాన్ మహా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం ప్రాంతంలోని పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చలో పరేడ్ గ్రౌండ్స్ కు భారీగా తరలిరావాలి

- ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని

- భానుక నర్మద మల్లికార్జున పిలుపు



**బోయిన్ పల్లి, మే 9.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఎస్సీబీ సభ్యురాలు భనుక నర్మద మల్లికార్జున ప్రత్యేక పిలుపునిచ్చారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేస్తున్న భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేందుకు నిర్వహిస్తున్న చలో పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ 8,000 కోట్ల విలువైన పలు కీలక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు.కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్, హైదరాబాద్‌లో నూతన పెట్రోలియం టెర్మినల్, ఎంఎంటీఎస్ ఫేజ్-2 విస్తరణ వంటి ప్రధాన ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, జాతీయ భద్రతతో పాటు తెలంగాణ పురోగతిపై ప్రధాని మోదీ సభలో కీలక ప్రసంగం చేయనున్నారని తెలిపారు. ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయడానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చేవెళ్ల మోడల్ స్కూల్‌లో "సమ్మర్ క్యాంప్"

- విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలి

- మండల విద్యాధికారి పురందాస్







**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో మే 11 నుంచి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి, మండల విద్యాధికారి పురందాస్ తెలిపారు. మండలంలోని 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సమ్మర్ క్యాంప్‌లో 100 మంది విద్యార్థులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. క్యాంప్‌లో పాల్గొనే విద్యార్థులకు ప్రతిరోజూ స్నాక్స్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన పెంపొందించడంలో ఈ క్యాంప్ ఉపయోగపడుతుందని ఎంఈవో పురందాస్ అన్నారు. ప్రవేశాలు పొందదలిచిన విద్యార్థులు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, చేవెళ్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు. క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ ఏఎంసీ వైస్ చైర్మన్



**బషీరాబాద్ మే 9 ప్రజా జ్యోతి** :బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండలో శనివారం మాజీ సర్పంచ్ సూర్య నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్,గొట్టిగా మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొని నూతన గృహంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన కొర్విచేడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**బషీరాబాద్ మే 09 ప్రజా జ్యోతి** :మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బషీరాబాద్ మండలం కొర్విచెడ్ (గని) బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రాజకీయ పరిస్థితులు పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలు తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. నాయకులు మాజీ ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. ఈ భేటీలో కొర్విచెడ్ (గని) సర్పంచ్ భర్త మాజీ ఎంపిటిసి మండల పోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, యువ నాయకులు శివ, వార్డు సభ్యులు కోటప్ప, బిఆర్ఎస్ నాయకులు తిరుపతి, వీరేశం, చందర్ నాయక్, అశోక్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రమేష్ కుమార్



**కుల్కచర్ల మండలం మే 9 (ప్రజాజ్యోతి)** కుల్కచర్ల మండల ప్రజలు సైబర్ మోసాల బారిన అవగాహన తెలుసుకోవాలని ప్రస్తుతం బస్సులు, మార్కెట్లు, జాతరలు మరియు ఇతర రద్దీ ప్రాంతాలలో సెల్‌ఫోన్ దొంగతనాలు పెరుగుతున్నాయి. దొంగలు ఫోన్ దొంగలించిన వెంటనే అందులో ఉన్న సిమ్ కార్డులను వేరే మొబైల్ ఫోన్లలో ఉపయోగించి, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్స్ ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాల్లో ఉన్న డబ్బులను తమ ఖాతాలకు అక్రమంగా బదిలీ చేసుకుంటున్నారని తెలిపారు
నిన్న కుసుమసముద్రం గ్రామానికి చెందిన వడ్డె రాములు మొబైల్ ఫోన్ దొంగిలించబడగా, దొంగలు అతని సిమ్ కార్డు వేరే ఫోన్‌లో ఉపయోగించి అతని బ్యాంక్ ఖాతా నుండి రూ.38,000/-లను వేరే ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. బాధితుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో రూ.20,000/- మొత్తాన్ని హోల్డ్‌లో ఉంచడం సాధ్యమైంది తెలిపారు. ప్రజలు ఈ విధమైన సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి అని తెలిపారు.
బస్సులు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్లలో మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలి.
మొబైల్ ఫోన్‌కు బలమైన పాస్‌వర్డ్ లేదా ఫింగర్ ప్రింట్ లాక్ పెట్టుకోవాలి యూపీఐ యాప్స్‌కు ప్రత్యేక పిన్ నెంబర్ ఉంచి ఇతరులతో పంచుకోకూడదు.
మొబైల్ పోయిన వెంటనే సంబంధిత సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి ఫోన్ పోయిన వెంటనే బ్యాంక్ మరియు యూపీఐ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలి సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఇలాంటి మోసాలను నివారించవచ్చు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం

- ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి పై కలెక్టర్ దృష్టి



**వికారాబాద్ ప్రతినిధి, మే 9(ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియలను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. సెన్సస్ కార్యక్రమంపై సిబ్బందికి మార్గదర్శకాలు ఇవ్వాలని, అలాగే ముఖ్యమంత్రి సమావేశానికి విద్యార్థులు, తల్లిదండ్రుల తరలింపుకు తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సి పి ఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల శ్రేయస్సును కోరే నాయకుడిపై కేసులు

-దాడులు దౌర్జన్యాలను అరికట్టే నాయకుడిపై మచ్చ పెట్టడమే

-వీరారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి

**తాండూరు మే 9 ప్రజా జ్యోతి :-** తాండూర్ శాసనసభ్యులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజల శ్రేయస్సును కోరే నాయకుడు గా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముందుకు వెళ్తున్నాడని వీరా రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి గుర్తు చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న నాయకుడి పేరు ప్రతిష్టలను దెబ్బతీయడం కోసమే బిఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలో భాగమే ఎమ్మెల్యే పై చేసిన కేసులని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిపై ఎలాగైనా బురద జల్లేందుకే బలవంతంగా వత్తిడి చేసి పోలీసులతో కేసు పెట్టించారని వీరా రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థుల ఫలితాలు ప్రకటించిన తర్వాతనే విజయం సాధించిన కౌన్సిలర్లను పలకరించడానికి కౌంటింగ్ ప్రాంగణంలోని విలేకరులు ఉన్న స్థానానికి వెళితే ఓర్వలేకనే కేసులు పెట్టించారని గుర్తు చేశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎప్పుడు కూడా చట్టానికి విరుద్ధంగా ఏ పనులు చేయరని గుర్తు చేశారు.



బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దాడులు దౌర్జన్యాలు చేసే అలవాటు ఉండడంతోనే ఇతరులపై కూడ బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల శ్రేయస్సుతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మనోహర్ రెడ్డికి మాయని మచ్చగా ఉంటాడని ఒరువలేక ఇలాంటి దుశ్చర్యలకు వడిగడుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలు అందరికీ తెలుసని అలాంటి వ్యక్తులను ప్రజలు ఎప్పుడూ నమ్మరని గుర్తు చేశారు. కావాలని కేసులు పెట్టించిన అవి ఎన్నటికి నిలువని న్యాయం మా వైపు ఉంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రతి ధాన్యంపుగింజను కొనుగోలు చేస్తాం







కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పెట్టొద్దు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి

ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి

సర్పంచ్ భారతి

**బషీరాబాద్ మే 09 ప్రజా జ్యోతి** :ప్రతి ధాన్యంపు గింజను కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. శనివారం బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి,సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు కొనుగోలు కేంద్రంలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి ధాన్యం తూకం రవాణా చెల్లింపులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మారావు ,ఉప సర్పంచ్ రవి, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య, శ్రీశైలం, బాబు, డ్వాక్రా మహిళలు వార్డ్ మెంబర్స్. గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. టాపర్ విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం



**చేవెళ్ల మే09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో మండల్ టాపర్‌గా నిలిచిన కె. భవ్య రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా సన్మానించారు. విద్యార్థినికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి, ఆర్థిక సాయంగా నగదు బహుమతి అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని మరింత కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాకేశ్ డిన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండిఏ లేఔట్ వెస్ట్ పేజ్ లో పర్యటన

ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

లేఔట్ లో నివాసతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ





**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి** : ఉప్పల్ భగాయత్ వెస్ట్ సైడ్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అపార్ట్మెంట్లను సందర్శించి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లేఔట్ లో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు పలు సమస్యలను నివాసతులు లేవనెత్తగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి శివప్రసాద్ డాక్టర్ రాఘవేందర్ శ్రీరామ్ సందీప్ విష్ణువర్ధన్ రెడ్డి మల్లికార్జున్ కమల్ మహిపాల్ టీవీఎస్ఎస్ కృష్ణమూర్తి ఆదిత్య బాలకృష్ణ నరోత్తం రెడ్డి శేషాచారి కృష్ణ సందీప్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి వాసవి మెట్రో పోలీస్ అపార్ట్మెంట్ వాసులు, తదితర అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ కాలనీ సమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి** :రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పర్యటించారు ,ఈ సందర్భముగా కాలనీ వాసులతో కలిసి ముందుగా వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు కాలనీ వాసుల ప్రధాన సమస్యలు డ్రైనేజీ సమస్య డంపింగ్ యార్డ్ పాత కమ్యూనిటీ హాల్ ను కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి బస్టాప్: పాలిటెక్నిక్ నుండి విశాల్ దగ్గరకి మార్చాలి .రోడ్ నెంబర్ 1 లో మద్యం బాబులు న్యూసెన్స్ వల్ల కాలనీ వాసులు నిత్యం ఇబ్బందులకు గురి అవ్వటం వల్ల ,రోజు పెట్రోలింగ్ వారు వచ్చేటటు ఏర్పాటు చేయాలనీ వంటి సమస్యలపై కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సంబంధిత ,జిచ్ఎంసీ అధికారి శ్వేతా (ఏ ఈ ) జలమండలి ( హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి (ఏ ఈ ) రవీందర్ ను సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో కాలనీ మెంబర్స్ అనిల్ కుమార్ (ప్రెసిడెంట్) పవన్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్ ),నవీన్ పటేల్ ,జీవన్ రెడ్డి ,రమేష్ ,వెంకట్ రెడ్డి మ్యాతుస్ రామేస్వర్రావు, నాగేంద్ర బాబు బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరావు కాలేరు నవీన్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్, చాంద్ పాషా ,బిఎన్ చారి , దయాకర్ రెడ్డి ,బొసాని పవన్ సమీర్ శరత్ జాన్,ఆనంద్,బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు,



## మొయినాబాద్ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా గోటూరి అనిత రెడ్డి వంశి రెడ్డి

- అజీజ్‌నగర్ సమావేశంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మొయినాబాద్, మే 09 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా గోటూరి అనిత రెడ్డి ఎన్నిక కావడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం శ్రీనివాస్ రెడ్డి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఉపాధ్యక్షుడిగా టి. జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆలూరి రవీందర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా గడ్డం సుధాకర్, ఆలూరి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. కోశాధికారిగా మేన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోమ నరేష్ యాదవ్, కుమ్మరి రాజు ఎంపికయ్యారు. సలహాదారుడిగా గౌండ్ల నిరంజన్ గౌడ్ నియమితులయ్యారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిన్న మంగళారం ఆంజనేయులు గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉపసర్పంచుల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# గౌతమ్‌నగర్ ఓటర్ల సమస్యపై అధికారులను కలిసిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, మే 09 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్, పైప్‌లైన్ రోడ్డు ప్రాంతానికి సంబంధించిన 16 పోలింగ్ బూత్‌లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వెరిఫికేషన్‌లో భాగంగా 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల తొలగింపునకు గురైన విషయం వెలుగులోకి వచ్చింది. 2002 ఓటరు జాబితాలో బూత్ నం. 351 నుండి 366 వరకు గల 16 బూత్‌లు లేకపోవడంతో ప్రస్తుతం గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న వేలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి గల్లంతయ్యాయి. ఈ విషయమై గౌతమ్‌నగర్‌వాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం డిప్యూటీ కమిషనర్ డాక్యు నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ "గౌతమ్‌నగర్ కాలనీ ఉద్భవించినప్పటి నుండి ఈ ప్రజలందరూ ఇక్కడే స్థిర నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్లుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వీరి పేర్లు 2002 జాబితా పేరుతో తొలగించడం అన్యాయం. ఓటు హక్కు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 16 బూత్‌లను పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి" అని డీసీ ని కోరారు. దీనిపై స్పందించిన డీసీ, "ఈ అంశం జోనల్ కమిషనర్ పరిధిలోనిది.



జోనల్ కమిషనర్ తో చర్చించి, నిబంధనల ప్రకారం సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ మసూద్, సలావుద్దీన్, జహీర్, నషా ఖాన్, ఖలీల్, కలీం, జావేద్, జాఫర్ తదితరులు పాల్గొనారు.

# మోదీ సభను దిగ్విజయం చేయాలి

– మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

**చేవెళ్ల, మే 9(ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా తీశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా అధికంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు అమ్మడం




తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తోందని, ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ జనసమీకరణ చేపట్టాలని, మోదీ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు



నుంచి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, సామ మాణిక్య రెడ్డి, కేశేపల్లి వెంకట్రాంరెడ్డి, పత్తి సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, సామ కృష్ణారెడ్డి, విట్టల్ రెడ్డి, అభిషేకర్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, పురుషోత్తం రెడ్డి, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై జీఎస్టీ రద్దు చేయాలి

భక్తుల మనోభావాలను గౌరవించాలి : కాంగ్రెస్ నాయకుడు గాదె శివ

**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :** హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలు, కొబ్బరికాయలు కొట్టడం వంటి ఆధ్యాత్మిక ఆచారాలపై జీఎస్టీ లేదా ఇతర పన్నులు విధించడం పట్ల భక్తుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోడీ సార్, హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలు,



కొబ్బరికాయలు కొట్టడంపైనా పన్నులు వేస్తే సాధారణ భక్తుడు ఎలా భక్తి చేయగలడు? హిందూ సోదరుల మనోభావాలను గౌరవించి దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని పునరాలోచించాలి" అని కోరారు. దేవాలయాలు వ్యాపార కేంద్రాలు కాదని, అవి భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని ఆయన పేర్కొన్నారు. ఇతర మత ప్రార్థనా స్థలాల విషయంలో ఇలాంటి పరిస్థితులు కనిపించకపోతే, హిందూ దేవాలయాలపై మాత్రమే పన్నుల భారం పడుతోందనే భావన భక్తుల్లో కలుగుతోందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం హిందుత్వ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి నాయకులు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గాదె శివ సూచించారు. హిందూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట లో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి

**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి :** హేమాద్రి వేంకటేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి బోగారం లో హేమగ్రి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు



తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి కున శ్రీశైలం గౌడ్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,దేవాలయ చైర్మన్ కందడి హనుమంత్ రెడ్డి కందడి అంజి రెడ్డి ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ తో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు .ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దీనబంధు కాలనీ లో వైయస్సార్ విగ్రహాన్ని ఢీకొట్టిన కారు

– దెబ్బతిన్న వైఎస్ఆర్ విగ్రహం... ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్ఆర్ అభిమానులు

**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని దిన బంధు కాలనీ చౌరస్తాలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని శనివారం గుర్తు తెలియని



కారు ఢీకొట్టింది. దీంతో వైయస్సార్ అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఈ ఘటనపై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో వైయస్సార్ అభిమానుల ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ వెంకటేశం వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు జరిపి వైయస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమాని ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, శ్రీధర్ పటేల్, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ఎస్ పరశురాం, బాలు వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవని అనురాగ్ రిహాబిలిటేషన్ హాస్పటల్ ప్రారంభోత్సవం

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి లో నూతనంగా అవని అనురాగ్ ఆస్పటల్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని హాస్పటల్ ప్రారంభోత్సవం ఘనంగా చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంతంలో ఎంతో




అత్యాధునికత తో ఏర్పడినటువంటి అవని హాస్పిటల్ ఉండటం ఎంతో సంతోషదాయకమని ఈ సందర్భంగా అన్నారు అనంతరం నిర్వాహకులు డాక్టర్ శంకరాచారి మాట్లాడుతూ రీహాబిలిటేషన్ సెంటర్ శారీరకంగా, మానసికంగా మరియు మత్తు పదార్థాల అలవాట్ల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులను మళ్లీ సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి సహాయం చేసే కేంద్రం. అని అన్నారు. ఇక్కడ వైద్య చికిత్స, కౌన్సెలింగ్, థెరపీ, వ్యాయామాలు మరియు మార్గదర్శకత్వం అందిస్తాం అని అన్నారు ప్రమాదాల్లో గాయపడిన వారు, మత్తు పదార్థాల బానిసలు, మానసిక సమస్యలతో బాధపడేవారు ఈ హాస్పిటల్ ఈ పరిసర ప్రాంతంలో ఉండటం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు రాజకీయ నాయకులు బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వార్డుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

– మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి

– 12వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం

**చేవెళ్ల, మే 9(ప్రజా జ్యోతి):** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా వార్డులలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు (మల్కాపూర్)లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంతరెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోరు వేయించారు. శనివారం వారు బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొత్త బోరు ఏర్పాటు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్, కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మాధవి యాదిరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, యాదిరెడ్డి, జిలాని, సద్దాం, భుజంగారెడ్డి, రాజు, శ్రీశైలం, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి:

–ఆఫీస్ పెట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు విచ్చేయనున్న సందర్భంగా,మే 10వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబడనున్న బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని,శనివారం హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, ఆధ్వర్యంలో మియాపూర్ లో ఘనంగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మియాపూర్ వాణిజ్య వ్యాపారులకు, డాక్టర్స్,మార్వాడీ సమాజ్ వారికి, స్ట్రీట్ వ్యాపారులకు స్థానిక ప్రజలకు సభ ఆహ్వాన పత్రికలను,వీవీఐపీ ఇన్విటేషన్ లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు రామారావు,బీజేవైఎం నాయకులు వెంకట్, మహేష్ యాదవ్,రాజు సింగ్,రాకేష్ , నవీన్, హరీష్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శివాలయం వద్ద 34 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

– అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే శనివారం రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ శ్రీరామ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. 32 లక్షల తో అండర్





గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు, ఉప్పల్ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో బావికాడి సత్తి రెడ్డి రాఘవేందర్ గుప్తా,మధు చారి రాజు రవీందర్ రెడ్డి ,సల్లా ప్రభాకర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి,సోమ మల్లేష్ .దర్శ రెడ్డి. చంద్రశేకర్ .కిశోర్ .సోమబాలమణి, సాయిబాబీ,మలమ్మ. ప్రభావతి. యాదమ్మ ,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి ( ఐపీస్) ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి :** మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శాంతి భద్రతల అంశాలపై, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు, కాలనీల్లో భద్రతా ఏర్పాట్లు, మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు, రాత్రి పహారా బలోపేతం వంటి అంశాలను ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా సీపీ సుమతి ఐపీస్ మాట్లాడుతూ, ప్రజల భద్రత తమ ప్రాధాన్యత అని, ఉప్పల్ ప్రాంతంలో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండారి నీలం రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకుడు రవి ని సన్మానించిన యూనియన్ నాయకులు

**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :** హైదర్ నగర్ లో భవన నిర్మాణ కార్మికులు నూతన యూనియన్ ఏర్పడ్డ సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని యూనియన్ నాయకులు ఘనంగా



సన్మానించారు..ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని అన్నారు. నిరంతరం కార్మికులు పక్షాన తాను ఉంటానని అన్నారు. సహకరిస్తున్న కార్మికులకు నాయకులకు ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు, అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు




**నందిగామ, మే 09(ప్రజాజ్యోతి):** నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ప్రేమిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు.

## జనగణన--2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ప్రతి పౌరుడు ముందుకు వచ్చి వివరాలు నమోదు చేసుకోవాలి -- ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు



**అల్వాల్ , మే 9: (ప్రజా జ్యోతి):**దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్వయంగా తన వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జనగణన అనేది దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం ప్రభుత్వానికి అందడం ద్వారా అభివృద్ధి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కంటోన్మెంట్ కార్యాలయ సూపరిండెంట్ వెంకటరమణ, రెవెన్యూ సూపరిండెంట్ నవాబ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, అమీనుద్దీన్, భాగ్యనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సభకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:

-మొదటిపేజీ తరువాయి

డ్రోన్లు, బ్యాగులు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నీటి బాటిళ్లు, మంటలు రగిలించే వస్తువులు, పదునైన వస్తువులు తదితర నిషేధిత సామగ్రిని తీసుకురావద్దని సూచించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 10వ తేదీ అర్ధరాత్రి నుంచి రాత్రి వరకు డ్రోన్లు, ఇతర వైమానిక పరికరాల వినియోగంపై నిషేధం విధించారు. పరేడ్ గ్రౌండ్స్, బేగంపేట, ప్యారడైజ్, పాట్నీ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని సూచించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్, భువనగిరి జిల్లాల నుంచి వచ్చే బస్సులు ఉప్పల్ స్టేడియం పార్కింగ్ వద్ద నిలిపి, అక్కడి నుంచి మెట్రో రైళ్ల ద్వారా పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

ద్వారా జన సమీకరణ చేపడుతున్నామని వెల్లడించారు. సభకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. గత పది రోజులుగా గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, బస్తీలు, అర్బన్ ప్రాంతాలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు మోదీ సభ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఘన విజయం అనంతరం తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతోందని, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా మోదీ సారథ్యంలో పార్టీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించిన ఈటెల రాజేందర్, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని అన్నారు. మోదీని ప్రత్యక్షంగా చూడటానికి ప్రజలు స్వచ్ఛందంగా సభకు రావడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, బీజేపీకి దాడులు చేసే సంస్కృతి లేదని స్పష్టం చేశారు. మోదీ సభతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారనున్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, బీజేపీ నాయకులు బానుక మల్లికార్జున్, బీఎన్ శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.

రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

రైతులు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలి.

డీఎస్పీ వెంకటేశ్వర్లు

**మహబూబ్ నగర్ :** జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిఎస్పీ కోరారు.

## కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి రైతుల పడిగాపులు.

**వనపర్తి :** జిల్లాలో సివిల్ సప్ లై అధికారులు పూర్తిగా విఫలం. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించాలి.బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్నా రైతుల గోస అ ధికారులకు పట్టదా అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిసి నాయకుల సమావేశంలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపైన మొక్కలు, వడ్లు అరబోసి ఉండడంతో వ్యవసాయ

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు





- మినీ శిల్పారామం, ఉప్పల్ వేదికగా భరతనాట్య మహోత్సవం

**ఉప్పల్, మే 9, ప్రజా జ్యోతి :**శ్రీ లాస్య నృత్యాలయ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ ఫైడ్ ప్రపంచ రికార్డ్స్ సహకారంతో నిర్వహించబడుతున్న "నాట్య సూత్రం" కార్యక్రమం 2026 మే 9వ తేదీన హైదరాబాద్ లోని శిల్పారామం, ఉప్పల్ వేదికగా సాయంత్రం 5 గంటల నుండి ఘనంగా ప్రారంభమయింది. జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో నాట్యాచార్య డా॥ విశాఖ ప్రకాష్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమం భరతనాట్య వైభవాన్ని, భారతీయ సంస్కృతిని, భక్తి సంప్రదాయాన్ని ప్రతిభింభించింది. ఈ కార్యక్రమంలో శ్లోకం, పుష్పాంజలి, అలరిప్పు, జతిస్వరము, వర్ణం, కీర్తనం, తిల్లానా వంటి భరతనాట్య అంశాలతో పాటు "నాట్య సూత్రం" ద్వారా శ్లోకాలు, హస్తాలు, భేదాలు, వినియోగాలు వంటి నాట్యశాస్త్ర విశేషాలను ఆవిష్కరించారు. అంతర్జాతీయ ఫైడ్ ప్రపంచ రికార్డ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డు ప్రయత్నంగా



నిర్వహించబడిన ఈ మహత్తర కార్యక్రమం కళ, సంస్కృతి, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా ప్రేక్షకులకు చిరస్మరణీయ అనుభూతిని అందించింది.

# ధర్మారెడ్డి కాలనీలో ఘనంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

- సామాజిక బాధ్యతతో ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయ
- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్‌పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో, బండి రమేష్ సహకారంతో, మాకినేని యాకనారాయణ (వినోద్) - విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. కూకట్‌పల్లిలోని వివిధ కాలనీల నుండి సుమారు 230 మంది ప్రజలు తరలివచ్చి ఈ ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు.

**వైద్య సేవలపై ప్రశంసలు**

బసవతారకం ఆసుపత్రి వైద్య బృందం రోగులకు ఓపికగా



పరీక్షలు నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ అందించిన సేవలు ప్రజల మన్ననలు పొందాయి. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మాకినేని యాకనారాయణ (వినోద్)ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి, తుమ్మ వేణు, చావ శ్రీనివాస్, కిలారు శ్రీనివాస్ బాబు, కామినేని వాసు, సాయితులసి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాల కొనసాగింపుగా, ఈ నెల 17వ తేదీన భగత్ సింగ్ నగర్ ఫేజ్-2, వినాయక మండపం వద్ద జరగనున్న రెండవ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.
మాకినేని వినోద్ మాట్లాడుతూ ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీ వాసులకు, బసవతారకం ఆసుపత్రి యాజమాన్యానికి, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. భవిష్యత్తులో కూడా మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్ , మే 9: (ప్రజా జ్యోతి):** 190 తుర్కపల్లి డివిజన్‌లలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రతి ఇంటికి బీఆర్ఎస్ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమని, ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ పనులు చేయిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటిని గౌరవిస్తూ తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ రుసుములను ప్రకటించారు. సాధారణ సభ్యత్వం రూ.10 కాగా, క్రియాశీలక సభ్యత్వం రూ.50గా నిర్ణయించినట్లు తెలిపారు.
ఈ సమావేశాలకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ లోక్‌సభ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, ఆనంద్, ఆకుల నర్సింగరావు, వీరేశం యాదవ్, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, ఖలీల్, అరుణ్ రావు, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏకే మురుగేష్, ప్రభాకర్ గౌడ్, చిన్నా యాదవ్, కేబుల్ రమేష్, నరేష్, ఉపేందర్, వెంకటేష్, రాజు, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, శోభన్, మహేష్, భాస్కర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, సాయి, దేవేందర్, శ్రీదేవి, వైశాలి, కవిత, రంగమ్మ, కమలాతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, మహిళలు, యువకులు హాజరై సమావేశాలను విజయవంతం చేశారు.

## బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు..తెలంగాణ రాజకీయాల్లో కలకలం

**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం,17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. మొయినాబాద్ ప్రాంతంలోని ఫార్మ్ హౌస్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగినట్లు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 తీ/లి 12 కింద బండి సాయి భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసులు బాధితురాలి వాంగ్మూలం,కాల్ డేటా,డిజిటల్ ఆధారాలు,మెడికల్ సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఇక బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. తమ కుమార్తెపై మానసిక ఒత్తిడి పెరగడంతో రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కేసు నుంచి తప్పించుకునేందుకు తమ కూతురిపైనే తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై బండి సంజయ్ వర్గం పూర్తిగా భిన్నమైన వాదన వినిపిస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత "హనీ ట్రాప్" వ్యవహారమని,తమ వద్ద నుంచి రూ.5 కోట్ల డిమాండ్ చేశారని చెబుతున్నారు. రాజీ ప్రయత్నాల్లో భాగంగా రూ.50 వేల రూపాయలు ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే "ఎలాంటి తప్పు చేయనప్పుడు డబ్బులు ఎందుకు ఇచ్చారు? అన్న ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారి తీస్తోంది. ఈ అంశంలో నిజానిజాలు పోలీసు దర్యాప్తులోనే తేలాల్సి ఉంది. ప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా కూడా వేడెక్కుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండగా,సోషల్ మీడియాలో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది. కేసు దర్యాప్తు ఏ మలుపు తిరుగుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## బిజినెస్

### హ్యుందాయ్ కొత్త ప్లాన్: ఏంటో తెలుసా?




టాటా మోటార్స్, మహీంద్రా వంటి స్వదేశీ బ్రాండ్‌ల కారణంగా.. హ్యుందాయ్ తన పట్టును కోల్పోతూ, భారతీయ ప్యాసింజర్ వాహన విభాగంలో తన రెండవ స్థానం నుంచి కిందికి జారిపోతోంది. ఈ కార్ల తయారీ సంస్థ తిరిగి పుంజుకోవడానికి సన్నద్ధమవుతూ.. కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందడానికి ఒక ప్రణాళికను రూపొందించింది. కంపెనీ క్యూ4 ఆదాయాల ప్రకటన సందర్భంగా.. 2027 ఆర్థిక సంవత్సరంలో భారత మార్కెట్లో రెండు కొత్త ఎస్‌యూవీలను విడుదల చేయాలని యోచిస్తున్నట్లు హ్యుందాయ్ ప్రకటించింది. వీటిలో టాటా పంచ్ ఈవీకి పోటీగా నిలుస్తుందని భావిస్తున్న ఇన్‌స్టర్ ఈవీ, బేయాన్ ఆధారిత క్రాస్‌ఓవర్ ఉండే అవకాశం ఉంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఎండీ ఛ సీఈఓ తరుణ్ గార్గ్ ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో, రెండు పూర్తిగా కొత్త నేమ్‌ప్లేట్‌లను ప్రవేశపెట్టబోతున్నారు. వాటిలో ఒకటి కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగం, మరొకటి ఐసీఈ ఎస్‌యూవీ విభాగంలో ఉండనున్నాయి. భారతదేశంలోని ప్యాసింజర్ వాహన విభాగంలో పెద్ద భాగాన్ని ఆక్రమించిన, అత్యధిక డిమాండ్ ఉన్న వాహన విభాగాలైన కాంపాక్ట్ ాఖఎ, మిడ్-సైజ్ ాఖఎలలో ఈ రెండు కొత్త మోడళ్లను ప్రవేశపెట్టనున్నారు.

### బంధన్ బ్యాంక్ విస్తరణ

**హైదరాబాద్ :** తెలంగాణలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ఒకేసారి మూడు శాఖలను ప్రారంభించింది బంధన్ బ్యాంక్. వీటిలో హైదరాబాద్‌లో రెండు శాఖలను ఆరంభించిన సంస్థ..మరొకటి మిర్యాలగూడలో నెలకొల్పింది. దీంతో తెలంగాణలో శాఖల సంఖ్య 162కి చేరుకున్నాయి. తమిళనాడులో ఐదు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో రెండు చొప్పున ప్రారంభించినట్లు బంధన్ బ్యాంక్ ఎండీ, సీఈవో పార్థ ప్రతీమ్ సేన్‌గుప్తా తెలిపారు. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో ఈ కొత్త శాఖలను ప్రారంభించినట్టు, తద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు.

# కష్టాల్లో ఉన్నాం.. ఖర్చులొద్దు

**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన రంగ సంస్థ, టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా.. వ్యయ నియంత్రణ దిశగా అడుగులేస్తున్నది. ఈ క్రమంలోనే 'సంస్థ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అనవసరపు ఖర్చుల జోలికి వెళ్లవద్దు' అని శుక్రవారం ఉద్యోగులకు యాజమాన్యం సూచించింది. అలాగే ఇప్పటికైతే ఉద్యోగాల తొలగింపులేమీ ఉండబోవని భరోసా ఇచ్చిన కంపెనీ.. కనీసం మూడు నెలలపాటైనా వార్షిక వేతనాల పెంపును వాయిదా వేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసినట్టు సమాచారం. ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్, సీఎఫ్‌వో సంజయ్ శర్మ, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ జీపీ.. టౌన్‌హాల్‌లో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. వీరంతా కూడా ఉద్యోగులకు దుబారాపై దృష్టి పెట్టండని నొక్కిచెప్పినట్టు తెలుస్తున్నది.

**ఇదీ సంగతి..**

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఓవైపు మార్కెట్‌లో విజృంభించిన ముడి చమురు ధరలు.. విమానయాన ఇంధనాన్ని 2.5-3 రెట్లు ఖరీదెక్కించాయి. మరోవైపు అమెరికాకు అండగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుండటంతో.. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాల్లో గగనతల ఆంక్షలు వచ్చిపడ్డాయి. ఈ ప్రభావం భారతీయ విమానయాన రంగంపై స్పష్టంగా పడుతున్నది. పెరిగిన నిర్వహణ ఖర్చులు, తగ్గిన ఆదాయం ఎయిర్‌లైన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా తాజా నిర్ణయాలే ఇందుకు నిదర్శనం. నష్టాల నుంచి గట్టెక్కడానికే ఈ వ్యయ నియంత్రణ చర్యలు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, గురువారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో తాత్కాలిక సెలవులు (ఈ సెలవులకుగాను ఉద్యోగులకు కంపెనీలు జీతాలు చెల్లించవు) సహా, వ్యయ నియంత్రణకున్న అన్ని అవకాశాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఉద్యోగులతో కంపెనీ ఉన్నతవర్గాలు పైవిధంగా చెప్పుకొచ్చాయి.




**మున్ముందు కష్టాలే..**

పొరుగున ఉన్న పాకిస్థాన్‌తో సరిహద్దు గొడవల దృష్ట్యా ఆ దేశ గగనతలాన్ని చాలాకాలం నుంచి వినియోగించుకోలేకపోతున్న భారతీయ విమానయాన సంస్థలకు.. గత 2 నెలలకుపైగా మెజారిటీ గల్ఫ్ దేశాలకూ స్వేచ్ఛగా వెళ్లలేని దుస్థితి తలెత్తింది. పశ్చిమాసియా సంక్షోభం.. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైంది మరి. నిజానికి దేశీయ విమానయాన పరిశ్రమకు గల్ఫ్ దేశాలకు వచ్చిపోయేవారి నుంచి పెద్ద ఎత్తునే ఆదాయం వస్తుంది. అయితే అక్కడి ఉద్రిక్తతలు ఈ బిజినెస్‌కు గండికొట్టాయి. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు దిగజారుతుండటం కూడా విమానయాన సంస్థల కష్టాలను పెంచేస్తున్నది. ఆయా సిబ్బందికి, విదేశీ ఎయిర్‌పోర్టుల్లో వినియోగించుకున్న సేవలకుగాను చెల్లింపులు డాలర్లలోనే ఉంటాయి మరి. మొత్తానికి ఎయిర్ ఇండియా నిర్ణయాల నేపథ్యంలో ఇతర దేశీయ విమానయాన సంస్థలూ ఇదే దిశగా పయనించేందుకు ఆస్కారం ఉన్నది. ఇప్పటికే ఆయా కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరుత్సాహకరంగా వస్తున్నది చూస్తూనే ఉన్నాం. గత కొద్ది రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ తీవ్ర ఒడిదుడుకులకు షేర్లు లోనవుతున్నాయి. దీంతో భారతీయ విమానయాన పరిశ్రమకు మున్ముందు కష్టకాలమేనన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**తగ్గనున్న సర్వీసులు**

గగనతల ఆంక్షలున్న, నష్టాలు వస్తున్న మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించే లేదా నిలిపివేసే యోచనలో ఎయిర్ ఇండియా ఉన్నది. ఈ మేరకు సంస్థ సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ సంకేతాలిచ్చారు. ఈ జూన్-జూలైలో విమానాల సంఖ్య తగ్గవచ్చు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా దాదాపు 190 విమానాలను నడుపుతున్నది. వారానికి సుమారు 8వేల సర్వీసులు నడుస్తున్నాయి గత ఆర్థిక సంవత్సరం ఇంచుమించుగా 62 మిలియన్ల ప్రయాణికులను తీసుకెళ్లింది.

## బంగారం, వెండి ధరలు: వారం రోజుల్లో ఊహించని మార్పు!



బంగారం వెండి ధరలు ఎప్పుడెలా ఉంటాయో ఊహకందకుండాపోయింది. ఈ రోజు తగ్గితే.. రేపు పెరిగిపోతున్న పరిస్థితులు వారం రోజుల్లో కళ్లకు కట్టినట్లు కనిపించాయి. ఈ కథనంలో ఏడు రోజుల్లో (మే 3 నుంచి మే 9 వరకు) పసిడి ధరలు ఎలా మారాయి. ప్రస్తుతం ఏ మార్క్ దగ్గర ఉన్నాయనే వివరాలు చూసేద్దాం. హైదరాబాద్, విజయవాడ నగర్లో మే 3న (ఆదివారం) 1,50,930 రూపాయల వద్ద ఉన్న తులం గోల్డ్ రేటు నేటికి (శనివారం) 1,52,350 రూపాయల వద్దకు చేరింది. అంటే వారం రోజుల్లో రూ.1420 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల ధర ఈ సమయంలోనే 1,38,350 రూపాయల దగ్గర నుంచి రూ.1,39,650 వద్దకు (రూ.1300 పెరిగింది) చేరింది. ఇక చెన్నై నగరంలో వారం రోజుల్లో బంగారం ధరలు భారీగానే పెరిగాయి. మే 3న రూ.152730 వద్ద ఉన్న 10 గ్రాముల గోల్డ్ రేటు..154370 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం బంగారం రేటు 1,40,000 రూపాయల దగ్గర నుంచి 141500 రూపాయల వద్దకు చేరింది. దీన్ని బట్టి చూస్తే పసిడి ధర వారం రోజుల్లో ఎంతలా పెరిగిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 1,51,230 రూపాయల వద్ద ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 1,52,500 రూపాయల వద్దకు చేరింది. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు రూ.1,38,500 నుంచి రూ.1,39,800 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరల మాదిరిగానే.. వెండి ధరలు కూడా అమాంతం పెరిగాయి. మే 3న రూ.2.70 లక్షల వద్ద ఉన్న కేజీ సిల్వర్ రేటు.. ఈ రోజు రూ.2.80 లక్షల వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే వెండి రేటు వారం రోజుల్లో రూ.10 వేలు పెరిగినట్లు స్పష్టమవుతోంది.

# గుజరాత్‌కు వరుసగా నాలుగో విజయం

**దంచికొట్టిన గిల్.. రషీద్ మ్యాజిక్**

**77 పరుగుల తేడాతో ఓడిన రాజస్థాన్**

**జైపూర్:** ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారిన దశలో గుజరాత్ టైటాన్స్(జీటీ) టాప్ గేరులో దూసుకెళ్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84) మెరు పు బ్యాటింగ్‌కు తోడు రషీద్ ఖాన్ (4/33) స్పిన్ మ్యాజిక్ చేయడంతో వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలిచి రెండో ప్లేస్‌కు దూసుకొచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 77 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. గిల్, సాయి సుదర్శన్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో55) ఫిఫ్టీలతో రాణించడంతో తొలుత జీటీ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. ఛేజింగ్‌లో రాయల్స్ 16.3 ఓవర్లలో152కే ఆలౌటై ఐదో ఓటమి మూటగట్టుకుంది. జడేజా (25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), వైభవ్ సూర్యవంశీ (16 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 36) పోరాడారు. హోల్డర్ (3/12) మూడు వికెట్లు తీశాడు. రషీద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**గిల్-సుదర్శన్ షో**

ఓపెనర్లు సుదర్శన్- గిల్ పవర్ ప్లేలో దంచికొట్టడంతో టైటాన్స్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆర్చర్ వేసిన తొలి ఓవర్లోనే నాలుగు వైడ్స్, నోబాల్‌తో కలుపుకుని 18 రన్స్ టైటాన్స్ ఖాతాలో చేరాయి. బ్రిజేష్ రెండో ఓవర్లో ఫోర్, సిక్స్‌తో బాదుడుకు శ్రీకారం చుట్టిన సాయి.. ఆ వెంటనే దేశ్‌పాండేనూ అలాగే శిక్షించాడు. ఆర్చర్ ఐదో ఓవర్లో 4, 6, 4తో గిల్ సైతం జోరందుకోవడంతో పవర్ ప్లేలో జీటీ 82/0తో పటిష్ట స్థితిలో నిలిచింది. 30 బంతుల్లో సాయి అర్ధ శతకం పూర్తవగా.. పదోఓవర్లో సింగిల్‌తో గిల్ కూడా ఈ సీజన్‌లో నాలుగో హాఫ్ సెంచరీ సాధించాడు.




అయితే ఇదే ఓవర్లో సాయి.. లాంగాన్‌లో ఆర్చర్‌కు క్యాచ్ ఇవ్వడంతో 118 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్‌డౌన్‌లో వచ్చి సిక్స్, ఫోర్‌తో టచ్‌లో కనిపించిన బట్లర్ (13)ను జడేజా వెనక్కి పంపాడు. అయినా సుందర్ (37 నాటౌట్)తో కలిసి మరింత ధాటిగా ఆడేందుకు యత్నించిన గిల్.. చూడచక్కని షాట్లతో అలరించినా బ్రిజేష్ 17వ ఓవర్లో తుషార్‌కు క్యాచ్ ఇవ్వడంతో టైటాన్స్ స్పీడు తగ్గింది. ఒకదశలో 250 ప్లస్ స్కోరు చేస్తుందనుకున్న ఆ జట్టు.. ఆఖర్లో తడబడ్డా సుందర్, తెవాటియా (14 నాటౌట్) మెరుపులతో భారీ లక్ష్యాన్ని ఉంచింది.

**తిప్పేసిన రషీద్**

ఛేదనలో ఎప్పట్లాగే సూర్యవంశీ బ్యాట్‌కు పనిచెప్పడటంతో రాయల్స్ ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. ఆ సీజన్‌లో నాలుగోసారి సిక్స్‌తో ఖాతా తెరిచిన ఈ వండర్ కిడ్.. సిరాజ్, రబాడ బౌలింగ్‌లో భారీ షాట్లతో అలరించాడు. కానీ, మూడో ఓవర్లో సిరాజ్ వేసిన బౌన్సర్‌ను ఆడబోయి ఫైన్ లెగ్ వద్ద అర్షద్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే రబాడ.. స్టాండిన్ కెప్టెన్ జైస్వాల్ (3)ను ఔట్ చేయగా హెట్‌మయర్ (6) సైతం నిరాశపరిచాడు. జురెల్ (24).. సిరాజ్ ఐదో ఓవర్లో 6, 4, 6, 6తో 22 రన్స్ రాబట్టడంతో ఆ జట్టు ఛేదన దిశగా సాగుతున్నట్టే కనిపించింది. కానీ 8వ ఓవర్లో బౌలింగ్‌కు దిగిన రషీద్ మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. జురెల్‌తో పాటు హార్డ్ హిట్టర్ ఫెరీరా (4)నూ క్లీన్‌బౌల్డ్ చేసి రాయల్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. తన తర్వాతి ఓవర్లో శుభం దూబే (15)ను కూడా బౌల్డ్ చేసిన రషీద్.. ఒంటరిపోరాటం చేస్తున్న జడేజాను ఏడో వికెట్‌గా ఎల్బీ చేయడంతో రాయల్స్ ఓటమి ఖాయమైంది. హోల్డర్ మిగిలిన ముగ్గురి పని పట్టాడు.

**వండర్ కిడ్ ఏ 100 సిక్సర్లు**

టీ20 క్రికెట్‌లో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా, ఈ ఘనత సాధించిన పిన్న వయస్కుడిగా 15 ఏళ్ల సూర్యవంశీ రికార్డుకెక్కాడు. 515 బంతుల్లో అతను ఈ మార్కు అందుకొని కరణ్‌బీర్ సింగ్ (813 బంతులు) రికార్డు బ్రేక్ చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 229/4 (గిల్ 84, సుదర్శన్ 55, బ్రిజేష్ 2/47, యశ్‌రాజ్ 1/37);
రాజస్థాన్: 16.3 ఓవర్లలో152 ఆలౌట్ (జడేజా 38, సూర్యవంశీ 36, రషీద్ 4/33)

### పాక్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత జట్టు

**బ్రాడ్‌కాస్టర్ ఘోర తప్పిదంతో నవ్వుల పాలు**

**ఢాకా:** పాకిస్థాన్, బంగ్లాదేశ్ తొలి టెస్టు సందర్భంగా మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న 'ఫాక్స్ 501 హెచ్‌డీ' చానల్ ఘోర తప్పిదం చేసి నవ్వులపాలైంది. రెండో రోజు ఆట ప్రారంభమవగానే పాక్ తుది జట్టు స్థానంలో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు ఆటగాళ్ల పేర్లను చూపించింది. అందులో ఇంకా టెస్టు అరంగేట్రం చేయని తిలక్, శివం దూబే పేర్లు కూడా ఉండటంతో నెటిజన్లు సదరు చానెల్‌ను ఓ ఆటాడుకున్నారు. ఈ మ్యాచ్‌లో బంగా తొలి ఇన్నింగ్స్‌లో 413 పరుగులకు ఆలౌటైంది. తర్వాత పాక్ 179/1తో రెండో రోజు ముగించింది.




## స్పోర్ట్స్

### బరువు పెరిగి పరువు తీశావు..

### పారిస్ ఒలింపిక్స్‌లో పతకం పోగొట్టావు


**సంచలన ఆరోపణలతో స్టార్ రెజ్లర్ వినేశ్‌కు రెజ్లింగ్ సమాఖ్య షోకాజ్**

**6 నెలల నోటీసు ఇవ్వలేదని ఫొగాట్ రీఎంట్రీకి మోకాలడ్డు**

**జూన్ 26 వరకు దేశీయ టోర్నీల్లో పోటీ పడకుండా నిషేధం**



**న్యూఢిల్లీ:** లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌పై ఫోకస్ పెట్టి తిరిగి మ్యాట్‌పైకి రావాలని నిర్ణయించిన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) షాకిచ్చింది. అంతర్జాతీయ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ నుంచి తిరిగి వచ్చే అథ్లెట్లు పూర్తి చేయాల్సిన ఆరు నెలల నోటీసు గడువును పాటించనందున జూన్ 26 వరకు ఆమెను దేశీయ పోటీల్లో పాల్గొనకుండా అనర్హురాలిగా ప్రకటించింది. అంతేకాకుండా క్రమశిక్షణా రాహిత్యం, డోపింగ్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణల కింద ఆమెకు 15 పేజీల షోకాజ్ నోటీసు జారీ చేసింది. దాంతో యూపీలోని గొండాలో ఆదివారం మొదలయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో ఆడే అవకాశాన్ని ఫొగాట్ కోల్పోయింది. ఇక, వినేశ్‌కు ఇచ్చిన నోటీసులో డబ్ల్యూఎఫ్ఐ సంచలన ఆరోపణలు చేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురై భారత రెజ్లింగ్ ప్రతిష్టకు వినేశ్ నష్టం కలిగించిందని ఆరోపించింది. ఆ మెగా ఈవెంట్‌లో భారత్ గెలవాల్సిన పతకం ఆమె నిర్లక్ష్యం కారణంగా కోల్పోయిందని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా 2024 మార్చిలో నిర్వహించిన ట్రయల్స్‌లో ఒకేసారి రెండు వెయిట్ కేటగిరీల్లో పోటీ పడటం, రెండు సార్లు డోపింగ్ పరీక్షలకు అందుబాటులో లేకపోవడం (2024 సెప్టెంబర్ 25, 2025 డిసెంబర్ 18) వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. గతంలో బరువు నిర్వహణలో విఫలమైన ఇతర రెజ్లర్లపై కూడా తాము చర్యలు తీసుకున్నామని, వినేశ్ విషయంలోనూ నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోమని డబ్ల్యూఎఫ్ఐ స్పష్టం చేసింది. వినేశ్ 2024 డిసెంబర్ 14న తాను ఆగస్టు 2025 వరకు విరామంలో ఉంటానని తెలిపినప్పటికీ, నిబంధనల ప్రకారం రీఎంట్రీకి కనీసం ఆరు నెలల ముందుగా అధికారికంగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వినేశ్‌కు 14 రోజుల సమయం ఇచ్చింది. కాగా, షోకాజ్ నోటీసుపై పోరాటం చేస్తానని వినేశ్ సోషల్ మీడియా పోస్టులో తెలిపింది.



## రౌడీ గుండెలపై కాలు పెట్టిన కీర్తి సురేశ్.. విజయ్ బర్త్‌డే పోస్టర్!


విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమాల్లో రౌడీ జనార్దన్ కూడా ఒకటి. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్, గ్లింప్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. విజయ్ బర్త్‌డే సందర్భంగా నేడు(మే 9) మరో కొత్త పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో రిలీజ్ చేసిన పోస్టర్‌లో సీరియస్ లుక్‌లో కనిపించిన విజయ్.. కొత్త పోస్టర్ లవ్లీగా కనిపించాడు. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. అందులో విజయ్ వర్షంలో తడుస్తూ, చేతిలో తుపాకీ పట్టుకొని కూర్చొని ఉండగా.. అతని గుండెలపై ఒక అమ్మాయి కాలు పెట్టినట్లు ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తున్నారు. తొలిసారి తూర్పుగోదావరి యాసలో విజయ్ మాట్లాడబోతున్నాడు. 80వ దశకం నేపథ్యంలో కథనం సాగుతుంది. ఈ ఏడాది చివరిలో ఈ చిత్రాన్ని విడుదల చేసే అవకాశం ఉంది.

## ఫుల్ స్వింగ్‌లో రవితేజ 'ఇరుముడి'.. షూటింగ్ చివరి దశకు చేరిన మాస్ మహోరాజ మూవీ!




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## సత్యదేవ్ 'రావు బహదూర్' విడుదల వాయిదా.. కొత్త డేట్ ఫిక్స్!




వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.



## మంచులో మెరిసిన సమంత.. గ్లామర్‌తో పాటు తన ఆలోచనలతోనూ ఆకట్టుకున్న టాలీవుడ్ క్వీన్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు మరోసారి తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. ప్రముఖ మ్యాగజైన్ "ది నాడ్" మే 2026 ఎడిషన్ కోసం సమంత చేసిన లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గ్లామర్, ఎలిగెన్స్, స్టైల్ అన్నీ కలిసిన ఈ ఫోటోషూట్‌లో సమంత పూర్తిగా కొత్త అవతారంలో కనిపించి అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఈ షూట్‌లో సమంత ధరించిన ప్రతి అవుట్‌ఫిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా డీప్ నెక్ డిజైన్‌తో ఉన్న మెటాలిక్ మెష్ గౌన్‌లో ఆమె లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. మంచు నేపథ్యంతో చేసిన ఈ ఫోటోషూట్‌లో సమంత ఒక దేవకన్యలా కనిపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. డ్రెస్‌కు జత చేసిన అద్దాల టాసెల్స్, స్టైలిష్ మేకోవర్ మొత్తం షూట్‌కు ఒక డ్రామాటిక్ టచ్ ఇచ్చాయి. ఇక మరో లుక్‌లో ఐవరీ కలర్ ముత్యాల డ్రెస్‌లో సమంత మరింత గ్రేస్‌ఫుల్‌గా మెరిసిపోయారు. ప్రత్యేకంగా చేత్తో కుట్టిన ముత్యాలతో డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌కు బుల్గారీ జ్యువెలరీ, రెనే కావిల్లా ఫుట్‌వేర్ జత కావడంతో ఆమె లుక్ మరింత రిచ్‌గా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ "సామ్ అంటే స్టైల్‌కు మరో పేరు" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ ఫోటోషూట్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాలేదు. ఈ సందర్భంగా సమంత చేసిన వ్యాఖ్యలు కూడా ఆసక్తికరంగా మారాయి. "ఈ సినిమాలో హీరో ఎవరు?" అని అడిగితే.. "నేను ఇకపై అలాంటి సినిమాలు చేయడం లేదు" అంటూ సమంత కూల్‌గా సమాధానం ఇచ్చారు. తాను ఎంచుకునే సినిమాల్లో కథే అసలైన హీరో అని, నటుల కంటే కథకు ప్రాధాన్యత ఎక్కువగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మహిళల భావోద్వేగాలు, ఆలోచనలకు ప్రతిబింబంగా ఉండే పాత్రలనే ఇప్పుడు ఎంపిక చేసుకుంటున్నానని సమంత వెల్లడించారు. సినిమా ప్రపంచంలో మార్పు రావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందేనని ఆమె అభిప్రాయపడ్డారు. సమంత మాటలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## 'పని రాక్షసుడు' నాని.. 'ప్యారడైజ్' కోసం నేచురల్ స్టార్ పడుతున్న కష్టం ఇదే!

నాని.. ఈ పేరు ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒక బ్రాండ్‌గా మారిపోయింది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన, తన టాలెంట్, కష్టంతో నేచురల్ స్టార్ స్థాయికి ఎదిగారు. ప్రతి పాత్ర కోసం పూర్తిస్థాయిలో సిద్ధమయ్యే నాని డెడికేషన్ గురించి ఇండస్ట్రీలో ప్రత్యేకంగా మాట్లాడుకుంటుంటారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న అవైటెడ్ మూవీ ప్యారడైజ్ కోసం నాని పడుతున్న కష్టం గురించి ఆయన జిమ్ ట్రైనర్ విశ్వ భరత్ వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న విశ్వ భరత్.. నానితో తన ప్రయాణం ఎలా మొదలైందో చెప్పుకొచ్చాడు. హిట్ 2 సమయంలో నానితో పని చేయడం ప్రారంభించానని, అప్పటి నుంచి ఆయన డెడికేషన్‌ను దగ్గరగా చూస్తున్నానని వెల్లడించాడు. "నాని అన్న పని విషయంలో నిజంగానే రాక్షసుడు. సోషల్ మీడియాలో కొంతమంది ఆయనపై నెగెటివ్ కామెంట్లు చేస్తుంటే నాకు కోపం వస్తుంది. ఎందుకంటే ఆయన ఎంత కష్టపడతారో నేను దగ్గరగా చూస్తున్నాను" అని విశ్వ పేర్కొన్నాడు. ప్రస్తుతం 'ప్యారడైజ్' షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో సాగుతోందని, ఆ సినిమా కోసం నాని తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంటున్నారని తెలిపాడు. "ఉదయం 5 గంటలకు లేచి, 6 గంటలకే సెట్స్‌లో ఉంటారు. సాయంత్రం 7 గంటల వరకు యాక్షన్ సీన్లు చేస్తూనే ఉంటారు. రోప్స్ కట్టుకుని చేసే యాక్షన్ సీక్వెన్స్‌ల వల్ల బాగా అలసిపోతారు. అయినా అక్కడితో ఆగరు" అని విశ్వ చెప్పాడు. షూటింగ్ ముగిసిన తర్వాత కూడా నాని విశ్రాంతి తీసుకోకుండా వర్కౌట్ కొనసాగిస్తారని వెల్లడించాడు. సాయంత్రం ఆయన అసిస్టెంట్ నుంచి నాకు కాల్ వస్తుంది. నాని అన్న 40 నిమిషాలు ఇంట్లో ఉంటారు.. వర్కౌట్ చేస్తారు అని చెప్తారు. అప్పటికే ఉదయం నుంచి షూటింగ్‌లో అలసిపోయి ఉన్నా, మరో 45 నిమిషాలు కచ్చితంగా జిమ్ చేస్తారు. ఇవాళ వదిలేద్దాం అని ఎప్పుడూ అనరు అంటూ నాని క్రమశిక్షణను ప్రశంసించాడు. నాని తన పాత్రల కోసం ఎంతగా కష్టపడతారో చెప్పేందుకు విశ్వ మరో ఉదాహరణ కూడా ఇచ్చాడు. జెర్సీ సినిమా కోసం నాని ప్రత్యేకంగా క్రికెట్ శిక్షణ తీసుకున్నారని గుర్తుచేశాడు. "ఆ సినిమాలో అర్జున్ పాత్ర కోసం ఆయన పూర్తిగా క్రికెటర్‌లా మారిపోయారు. ఆయన ఆట చూసి మాజీ భారత క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా మెచ్చుకున్నారు. 'నువ్వు నిజంగానే ప్రొఫెషనల్ క్రికెటర్‌లా ఆడావు' అని చెప్పారట" అని విశ్వ వెల్లడించాడు. ఇప్పుడు 'ప్యారడైజ్'లో జడల్ పాత్ర కోసం కూడా అదే స్థాయిలో కష్టపడుతున్నారని చెప్పాడు. విశ్వ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాని అభిమానులు "ఇంత డెడికేషన్ ఉన్న హీరోకే విజయాలు వస్తాయి , నేచురల్ స్టార్ అంటే ఇదే" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com